ప్రచురణార్హమైన

భారత దేశ సర్వోన్నత న్యాయస్థానము
క్రిమినల్ అప్పీలేట్ అధికారపరిధి
క్రిమినల్ అప్పీల్ సంఖ్య-1586/2019
(ఎస్.ఎల్.పి.క్రిమినల్ అప్పీల్ సంఖ్య.9156/2017 నుండి )

ఎమ్.శ్రీకాంత్ ... అప్పీలుదారుడు

మరియు

తెలంగాణ రాష్ట్రము మరియు ఇంకొకరు ... ప్రతివాదులు

క్రిమినల్ అప్పీల్ సంఖ్యలు– 1587,1588/2019

(ఎస్.ఎల్.పి.క్రిమినల్ అప్పీల్ నెం.9160-9161/2017 నుండి)

తీర్పు

బి.ఆర్.గవాయ్, న్యాయమూర్తి

ఉభయ స్పెషల్ లీవ్ పిటిషన్లలో లీవ్ మంజూరు చేయబడినది.

2. తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రముల ఉన్నత న్యాయస్థానము , హైదరాబాద్ తేది. 01-06-2017 యొక్క ఏక సభ్య ధర్మాసనము వారు వెలువరించిన ఉమ్మడి తీర్పుకు వ్యతిరేకముగా,ఈ రెండు అప్పీళ్ళు దాఖలు చేయబడినవి.

3. ఎం.శ్రీకాంత్ అసలైన ముద్దాయి సంఖ్య 4 క్రైమ్ నెం .311/2010, పి.ఎస్., సెంట్రల్ క్రైమ్ విభాగము , హైదరాబాదులో తనపై క్రిమినల్ చర్యలు ఉపసంహరించాలని వేసిన అప్లికేషనును, సి.ఆర్.పి.సి.లోని విభాగము 482 ప్రకారము, ఉన్నత న్యాయస్థానములోని సింగల్ జడ్జి త్రోసి పుచ్చుటచే , ఎస్.ఎల్.పి.(క్రిమినల్) సంఖ్య 9156/2017 కేసును శ్రీకాంత్ దాఖలు చేసెను . శ్రీకాంత్ అసలైనముద్దాయి నెం 4, తనకు అట్టి తీర్పులో ప్రతికూలముగా చెప్పబడిన భాగమును మాత్రము సవాలు చేస్తూఎస్ .ఎల్.పి.(క్రిమినల్)

సంఖ్య 9156/2017ను దాఖలు చేసెను .కాగా, అసలైనఫిర్యాది , ఎస్.ఎల్.పి.(క్రిమినల్) సంఖ్య 9160-9161/2017 కేసులలో, తీర్పులోని కొంత భాగము ద్వారా సింగిల్ జడ్జి , 5,6,7,8 మరియు 9 సంఖ్య గల ముద్దాయిల విషయములో ఫిర్యాదును కొట్టివేసెనని సవాలు చేసెను. ఇందుమూలముగా ఎస్ .ఎల్.పి.(క్రిమినల్) సంఖ్య 9160-9161/2017 కేసులకు వ్యతిరేకముగా క్రిమినల్ అప్పీళ్ళు వేయబడినవి.

4. ప్రస్తుత అప్పీళ్ళను దాఖలు చేయుటకు గల వాస్తవ విషయములు ఈ క్రింద సూక్ష్మముగా తెలుపబడెను :

నిజ ఫిర్యాదులో చూపిన క్రమముననుసరించి కక్షిదారులను పేర్కొనిరి. క్రిమినల్ అప్పీలులో రెండవ ప్రతివాదిగా ఫాతిమా హస్నా చూపబడినది ఎస్ .ఎల్.పి. (క్రిమినల్) నెం. 9156/2017లో ఫిర్యాదిగా చూపబడినది మరియు ఫాతిమా హస్నా మొదటి ముద్దాయి , అనగా అక్రముద్దీన్ హాసన్ యొక్క సోదరి ఫిర్యాదియైన ఫాతిమా హస్నా మొదటి ముద్దాయితో సహా తొమ్మిది మంది వ్యక్తులపై ప్రత్యేక ఫిర్యాదును దాఖలు చేసెను . ఫిర్యాది పేర్కొనిన ఆరోపణలు టూకీగా ఈ విధముగా చెప్పవచ్చును . నారాయణ గూడ , హైదరాబాదులో గల ఇంటి నెం.3-5-1102,ఆస్తి 28-05-1996లో చనిపోయిన, ఫిర్యాది యొక్క, తండ్రిగారైన అఫ్జలుద్దీన్ హాసన్ గారికి సహజముగా చెందినది . అఫ్జలుద్దీన్ తల్లిగారైన ఖైరున్నీసా బేగమ్ సాహెబా యొక్క మరణము తరువాత అట్టి ఇంటిని మూజువాణి కానుకగా తేది 12-12-1996లోనూ మరియు మౌఖికముగా అట్టి కానుకను నిర్ధారించుట మూలము గాను అఫ్జలుద్దీన్ స్వాధ్యముగా పొందెను . ఫిర్యాది పేర్కొన్నినదేమనగా , ఆమె తండ్రిగారైన అఫ్జలుద్దీన్ మరణాంతరము అట్టి ఆస్తిని ఆమెతో పాటు ఆమె సోదరిమణులు మరియు ఆమె సోదరుడు అనగా మొదటి ముద్దాయి హక్కుగా పొందిరి . మరియు ఆమె తండ్రి 25-05-1989లో మెస్సర్స్ బంజారా కంస్ట్రక్షన్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ వారితో అట్టి ఆస్తిని అభివృద్ధి చేసే ఒప్పందమును చేసికొని , అతని జీవిత కాలములోనే దానిని రద్దు చేసెనని పేర్కొనెను . మరియు ఆమె తండ్రి మరణాంతరము మూడవ ముద్దాయి అబిద్ రసూల్ ఖాన్ అట్టి ఆస్తిని ఆక్రమించుటకు ప్రయత్నించగా, ఫిర్యాది యొక్క రిపోర్టును బట్టి క్రైమ్ నెం . 159/1996,ను విభాగములు 448 మరియు 380, ఐపిరసి ప్రకారము శిక్షర్హమైనదని తేది. 14-06-1966 మూడవ ముద్దాయికి వ్యతిరేకముగా కేసు నమోదు చేసిరి.

5. ఫిర్యాది ఈ కేసు విషయములను కొనసాగించుచూ , మెస్సర్స్ బంజారా కంస్ట్రక్షన్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ వారు అట్టి ఆస్తిపై హక్కును , మెస్సర్స్ ఎన్ఆర్ఐ హౌసింగ్ కంపెనీ

ప్రైవేట్ లిమిటెడ్ వారికి ప్రతినిధి అగు , మూడవ ముద్దాయి అబిద్ రసూల్ ఖానుకు కట్టబెట్టినారని తనకు తెలిసినదని చెప్పెను . ఇట్టి సంఘటనకు సంబంధించి ఏడుగురు వ్యక్తులుపై మరియు మెస్సర్స్ బంజారా కంస్ట్రక్షన్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ మరియు ప్రస్తుత కేసులోని మూడవ ముద్దాయి పైన కూడా విభాగములు 418 మరియు 420 మరియు సెక్షన్ 120–బి, ఐపి సి ప్రకారము పైన పేర్కొన్న వ్యక్తులు శిక్షార్హులని క్రైమ్ నెం 177/1996 కేసును నమోదు చేసిరి , అట్టి వ్యాజ్య కారణమును బట్టి , మూడవ ముద్దాయి మరియు మిగిలిన వ్యక్తులకు వ్యతిరేకముగా శాశ్వత నిషేదజ్ఞలను కోరుతూ ఫిర్యాది ఓ .ఎస్ నెం.1989/1996 కేసును దాఖలు చేసెను . మూడవ ముద్దాయి అగు అబిద్ రసూల్ ఖాన్ మేనేజింగ్ డైరెక్టరుగా ఉన్న మెస్సర్స్ బంజారా కంస్ట్రక్షన్ కంపెనీ పైన కూడా ఫిర్యాది యొక్క సోదరీమణులు ఓ .ఎస్ నెం. 1403/1999 కేసును వేసిరి , అట్టి ఒరిజినల్ సూ ట్సులో మధ్యంతరం ఉత్తర్వులు మంజూరు చేసిరని ఫిర్యాది పేర్కొనెను.

6. తన ఫి ర్యాదులో ఆమె సోదరుడైన మొదటి ముద్దాయి అక్రముద్దిన్ హాసన్ , ఉర్దూ భాషలో కల్పిత వీలునామాను సృష్టించి , అట్టి వీలునామాలో ఫిర్యాది , మరియు మొదటి ముద్దాయి యొక్క తల్లిదండ్రులైన అఫ్జలుద్దీన్ హాసన్ , మరియు లైక్వాతున్నీసా బేగములను ఫిర్యాది మరియు మొదటి ముద్దాయి యొక్క నాయనమ్మ అగు ఖరీమున్నీసా బేగం అట్టి ఆస్తిని వారి జీవిత కాలము అనుభవించాలనియు, వారి జీవిత కాలము తదుపరి అట్టి ఆస్తిని మొదటి ముద్దాయికి సంక్రమించునని వ్రాసినట్లుగా తప్పుడు వీలునామాను సృష్టించెనని తెలిపెను . మరియు అట్టి వీలునామా 02–04–1950వ తేదీన వ్రాయబడి రిజిష్ట్రరు చేయబడెనని పేర్కోనెను. మరియు మొదటి ముద్దాయి మరియొక కల్పిత నిర్ధారణ పత్రమును (హీబా బిల్ ముషా) 08–03–1990వ తేదితో సృష్టించి , దానిలో తేది . 29–08–1989 నాడు మౌఖికముగా ఆస్తిని మొదటి ముద్ధాయికి కానుకగా ఇచ్చినట్లునూ మరియు అట్టి ఆస్తిని అతనికి స్వాధీనము చేసినట్లును కల్పిత పత్రమును సృష్టించెను.

7. ఫిర్యాది ఇంకనూ ఇట్లు పేర్కొనెను . మొదటి ముద్దాయి కల్పించిన మౌఖిక వీలునామా మరియు నిర్ధారణ పత్రము ఆధారముగా ఆస్తి యొక్క ఆవరణకు హక్కుదారునిగా నటించుచూ,01–12–2008నాడు నెం. 3107/2008 పత్రమును సృష్టించి దానిని రిజిష్ట్రరు లీజుగా చూపించి , నాల్గవ ముద్దాయికి అట్టి స్థలమును సబ్ లీజు చేయుటకు ఆమోదము తెల్పినందున, ఐదవ ముద్దాయి అనగా హిందూస్థాన్ పెట్రోలియ o కార్పోరేషన్

లిమిటెడ్ (హెచ్‌పిసిఎల్) పక్షముగా నాల్గవ ముద్దాయి సబ్ లీజు చెసెను . ముద్దాయిలు 6 మరియు 9 అనువారు 5వ ముద్దాయి హెచ్‌పిసిఎల్ ఆఫీసులో ఉద్యోగులు అధికారులు నెం. 7 మరియు 8 ముద్దాయిలు లీజు పత్రమును ధృవీకరించిన సాక్ష్యులు అట్టి ఫిర్యాదు ప్రాతిపదికగా చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ గారు ప్రధమ సమాచార నివేదికను నమోదు చేయమని 24-11-2010 నాడు ఆదేశాలిచ్చిరి.

8. అనేక క్రిమినల్ పిటిషన్లు ఉన్నత న్యాయస్థానములో ఫైల్ చేసినట్లుగా తెలియుచున్నది. ఖాజా మోహిద్దీన్ అనగా 7వ ముద్దాయి మరియు 8వ ముద్దాయి జి.వి.ప్రసాద్ క్రిమినల్ పిటిషను నెం.6047/2013 ఫైల్ చేయగా, ఆబిద్ రసూల్ ఖాన్ అనగా మూడవ ముద్దాయి క్రిమినల్ పిటిషను నెం .6064/2013 ఫైల్ చెసెను . ఎస్.ఎల్.పి (క్రిమినల్) నెం. 9156/2017 కు వ్యతిరేకముగా ఫైల్ చేసిన క్రిమినల్ అప్పీలులో అప్పీలు దారుడుగా ఉన్న ఎం.శ్రీకాంత్ అనగా నాల్గవ ముద్దాయి క్రిమినల్ పిటిషన్ నెం . 6609/2013 ఫైల్ చెసెను.ముద్దాయి నెం. 5- హెచ్‌పిసిఎల్ మరియు అట్టి సంస్థ యొక్క అధికారులు , ముద్దాయి నెం.6, ఎస్.కె. శ్రూయ్ మరియు ముద్దాయి నెం .9, ఆర్. ఉమాపతి కలసి క్రిమినల్ పిటిషన్ నెం,. 8743/2013 ఫైల్ చేసిరి .ఉన్నత న్యాయస్థానము తన వివాదాస్పద తీర్పు ద్వారా , 3 మరియు 4వ ముద్దాయిల క్రిమినల్ పిటిషన్లను మినహాయించి మిగిలిన ముద్దాయిల క్రిమినల్ పిటిషన్లను అనుమతించిరి.

9. నాల్గవ ముద్దాయి మరియు అసలు ఫిర్యాది తన పిటిషన్ ను కొట్టి వేసినందునకు బాధతో మరియు ముద్దాయిల నెం . 5,6,7,8 మరియు 9 యొక్క పిటిషన్లను వివాదాస్పద ఉత్తర్వుల ద్వారా అనుమతించినందుకు వ్యధ చెంది, ఈ కోర్టును ఆశ్రయించెను.

10. అప్పీలుదారుడు ఎం. శ్రీకాంత్ తరుపున న్యాయవాది శ్రీ డి. రామకృష్ణా రెడ్డి మరియు ఫిర్యాది తరుపు న్యాయవాది శ్రీ షకీల్ అహ్మద్ సయ్యదుల వాదో పవాదనలు విన్నాము . నిజ ముద్దాయి నెం. 5- ఎస్‌పిసిఎల్ మరియు ముద్దాయి నెం.6 మరియు9 తరుపున వాదించిన శ్రీ కె. ఎం. నటరాజ్, అడిషనల్ సొలిసిటర్ జనరల్ వినిపించిన వాదనలు విన్నాము.

11. మొదటి ముద్దాయి వివాదాస్పద ఆస్తికి తానే స్వంతదారుగా వ్యవహరించుచూ , లీజు పత్రమును నాల్గవ ముద్దాయికి వ్రాయించి ఇచ్చుట జరిగినదనియు , వాస్తవానికి అట్టి ఆస్తికి

వారసులుగా ఫిర్యాది మరియు ఆమె సోదరిమణులు మరియు మొదటి ముద్దాయి కలరనియు దీనిలో నాల్గవ ముద్దాయి పాత్ర లీజు పత్రమును అతని పేరున మొదటి ముద్దాయి వ్రాయించుట మాత్రమే అనియు నిజ ముద్దాయి నెం .4 తరుపున న్యాయవాది వివరించెను . మరియు కల్పిత పత్రముల గూర్చిన పూర్తి నేరారోపణలు మొదటి ముద్దాయికి వ్యతిరేకముగా నున్నవి. నాల్గవ ముద్దాయి తరుపు న్యాయవాది తన వాదనలో ముందుకు సాగి ఈ విధముగా పేర్కొనెను. పెట్రోలు పంపు స్థాపనకై ముద్దాయి నెం.5– హెచ్‌పిసిఎల్ ఇచ్చిన ప్రకటన ఆధారముగా ముద్దాయి నెం. 4 , అర్జీ పెట్టుకొని , జరిగిన పోటీలో విజయము పొంది , వివాదాస్పద స్థలమును మొదటి ముద్దాయి నుండి లీజుకు తీసికోనెను తద్వారా , లీజుకు సంబంధించిన షరతుల ప్రకారము 4వ ముద్దాయి అట్టిస్థలమును దీర్ఘకాలము లీజు కొరకు తీసుకొనవలసి ఉంది. మరియు అట్టి స్థలమును ముద్దాయి నెం.5 – హెచ్‌పిసిఎల్ కు సబ్– లీజుకు ఇవ్వాలన్న షరతు గలదు, ఈ కేసు విషయములో ఫిర్యాది ముఖతా అంగీకరించిననూ, 4వ ముద్దాయికి కల్పిత పత్రములను తయారు చేయుటలో గాని , మొదటి ముద్దాయిని ఆస్తికి స్వంతదారుగా చూపించుటలో గాని పాత్ర కాలదని ఎలాంటి అంశములు చూపలేదు , మరియు ఫిర్యాదికి, మొదటి ముద్దాయికి మరియు వారి సోదరిమణులకు మధ్య అనేక సివిల్ కేసులు విచారణలో కలవు. అట్టి విషయములతో నాల్గవ ముద్దాయికి ఎలాంటి సంబంధము లేదు.

12. నాల్గవ ముద్దాయి యొక్క న్యాయవాది మరల ఈ విధముగా వివరించేను.వాస్తవానికి , నాల్గవ ముద్దాయి కేసును 5 ,6,7,8, మరియు 9వ నెం ముద్దాయిలకు వ్యతిరేకముగా వేసిన కేసును విడిగా చూడకూడదు . 5 ,6,7,8, మరియు 9వ నెం ముద్దాయిల కేసులో ఉన్నత న్యాయస్థానము యొక్క న్యాయమూర్తి ఎలాంటి తర్కమును ఉపయోగించి, అట్టి ముద్దాయిలకు వ్యతిరేకముగా వేసిన కేసును కొట్టి వేసెనో అదే తర్కమును ఉపయోగించి , నాల్గవ ముద్దాయి వ్యతిరేకముగా వేసిన కేసును కూడా కొట్టి వేసి ఉండవలసినది , మరియు నాల్గవ ముద్దాయి అనగా ఫిర్యాదికి వ్యతిరేకముగా నేర విచారణ కొనసాగించుట చట్టములోని విధి విధానాలను కేవలము దుర్వినియోగము చేయుటయే అని పేర్కొనెను.

13. శ్రీ షకీల్ అహ్మద్ సయ్యద్, ప్రైవేట్ ఫిర్యాది తరుపు న్యాయవాది పైన పేర్కొన్న వాదనకు భిన్నముగా ఈ క్రింది విధముగా వాదించెను. ఉన్నత న్యాయస్థానము వారు నాల్గవ ముద్దాయి వేసిన పిటిషనును సరిగానే కొట్టివేసిరి. ఎందుకనగా, ఫిర్యాదికి ఆస్తిపై రావలసిన లాభములను

రాకుండా చేయాలనే ఉద్దేశముతో మొదటి ముద్దాయి కల్పిత పత్రముల ద్వారా అట్టి ఆస్తిపై హక్కును చూపించుకొనెనని పూర్తిగా తెలిసి కూడా , మొదటి ముద్దాయి నుండి తన పక్షముగా లీజ్ పత్రమును వ్రాయించుకొనెను. శ్రీ షకీల్ అహ్మద్ సయ్యద్ తన వాదనలో , 5 ,6,7,8, మరియు9 ముద్దాయిల పిటిషన్లను ఆమోదించుటలో ఉన్నత న్యాయస్థానము వారు తప్పు చేసిరనియు ఏ మేరకు అట్టి కేసును ముద్దాయిలకు అనుకూలముగా కొట్టివేసిరో అట్టి దానిని తిరిగి సరి చేయవలెనని తెలిపెను.

14. శ్రీ కె. ఎం. నటరాజ్ , అడిషనల్ సొలిసిటర్ జనరల్ తన వాదనలో నెం. 5 ,6, మరియు 9 ముద్దాయిలను ఈ క్రిమినల్ వ్యాజ్యములో అనవసరముగా తీసుకొని వచ్చిరని పేర్కొనెను. మరియు ముద్దాయి నెం. 5– హెచ్‌పిసిఎల్ ఒక ప్రభుత్వము వారిచే తీసుకొనబడిన సంస్థ మరియు ముద్దాయి నెంబర్లు 6మరియు9 , ఆ సంస్థలో అధికారులు ఉన్నత న్యాయస్థానము వారు, అట్టి ముద్దాయిలకు వ్యతిరేకముగా ఎలాంటి రుజువులు లేవని సరిగానే పరిశీలన చేసి వారి పై గల నేర విచారణను కొట్టి వేసిరి.

15. హర్యానా రాష్ట్రము మరియు ఇతరులు మరియు భజన్ లాల్ మరియు ఇతరులు (1992 ఎస్ యుపిపి (1) ఎస్.సి.సి 335 )కేసులో ఈ కోర్టు తను వెలువరించిన పూర్వపు తీర్పులను పరిశీలించి , పొందు పర్చిన సూత్రములను తప్పక పరిగణలోనికి తీసుకొని తన , స్వాభావికమైన అధికారములను విభాగము 482 , సి.ఆర్.పి.సి. ప్రకారము వినియోగించి , ముద్దాయి పట్ల నేర విచారణను రద్దు పరచవలెను. ఈ క్రింది పరిశీలనా ంశములను ఈ సందర్భముగా సూచించవలెను :–

“**102.**కోడులోని అధ్యాయము XIV(14) లో గల వివిధ సంబంధితవిభాగములు మరియు అనుచ్ఛేదము 226 ద్వారా ఆపాదించబడినఅసాధారణ అధికారమును వినియోగించుట లేక కోడులోని విభాగము 482ప్రసాదించిన స్వాభావిక అధికారమును ప్రయోగించుట గూర్చి ఈ కోర్టుఅనేక కేసులలో ఇచ్చిన వరుస తీర్పులలో చట్టములోని సూత్రములను తెలిపిన మరియు అట్టి వివరణ నేపధ్యములో , ఈ క్రింది రకములైన , అట్టిఅధికారమును,ఏ కోర్టు విధానమునైనను దుర్వినియోగము నుండి ఆపుటకు లేక న్యాయ పరిరక్షణకు తోడ్పడుటకు ఉపయోగించవలెనని మేము సోదాహరణముగా తెలిపితిమి, అయిననూ, ఖచ్చితమైన, స్పష్టమైన నిర్వచనము ఇచ్చుటకు గానీ, చాలినంత సుగమ మార్గము కలదని గానీ, స్థిరమైన, మార్గదర్శకములు పొందు పర్చుటకు

గాని, కఠినమై సూత్రములు ప్రవేశ పెట్టుటకు గాని పరిశోధించిన అనేక కేసుల జాబితాను విడుదల చేసి అట్టి అధికారమును ప్రయోగించ వచ్చునని చెప్పు అసాధ్యము

1) ప్రాధమిక సమాచార నివేదికలో నైననూ , ఫిర్యాదిలోనైననూ పేర్కొన్న ఆరోపణలను ముఖ విలువ పరంగా పూర్తిగా అంగీకరించినప్పటికి అట్టి సంగతి ప్రాధమికముగా ఎలాంటి నేరమును రూపించదు , మరియు ముద్దాయికి వ్యతిరేకముగా కేసును నిరూపించదు.

2) ప్రాధమిక సమాచార నివేదికలో పేర్కొన్న ఆరోపణలు మరియు ప్రాధమిక సమాచార నివేదికతో పాటు గల ఏమైనా తదితర సాధనములు , గుర్తించదగిన నేరమును చూపలేవు. మరియు కోడులోని సెక్షన్ 155 (2) పరిధిలో మేజిస్ట్రేట్ ఉత్తర్వు ప్రకారము తప్ప , కోడులోని విభాగము 156 (1) ప్రకారము పోలీసు అధికారులు చేయు విచారణ న్యాయబద్ధము కాదు , వివాదాస్పదము కానీ ఆరోపణలు.

3) ప్రాధమిక సమాచార నివేదికలో గాని , ఫిర్యాదులో గాని , పేర్కొన్నవి గాని , దానికి బలము చేకూర్చు రుజువులు గాని నేరము జరిగినదని రూపించదు. మరియు ముద్దాయికి వ్యతిరేకముగా కేసును నిరూపించదు.

4) ప్రాధమిక సమాచార నివేదికలో పేర్కొన్న ఆరోపణలు గుర్తించదగిన నేరముగా రూపించదు, కానీ అది గుర్తింపు పొందని నేరము మాత్రమే కోడులోని విభాగము 155(2) ప్రకారము మేజిస్ట్రేట్ ఉత్తర్వులు లేనిచో , పోలీసు అధికారికి విచారణ చేయుటకు అనుమతి లేదు.

5) ప్రాధమిక సమాచార నివేదికలో గాని, ఫిర్యాదులో గాని చేసిన ఆరోపణలు మిక్కిలి అసంబద్ధము గానూ , స్వభావికముగా నమ్మశక్యము కానివిగా ఉన్నందున విచక్షణ గల ఏ వ్యక్తి కూడా అట్టి ప్రాతిపదికన ముద్దాయికి వ్యతిరేకముగా కేసు వేయుటకు కావలసిన కారణమున్నదని ఏవిధము గానూ నిర్ధారణ చేయలేదు.

6) కోడులోని ఏ విభాగముతో నైననూ ప్రకటిత న్యాయపరమైన అడ్డంకి జత కూడినచో, లేక సంబంధిత చట్టము ( దేని మూలముగా నేర విచారణ ప్రారంభించునో) అట్టి ప్రారంభము మరియు విచారణ కొనసాగించినప్పుడు , కోడులోని నిర్ధిష్ట విభాగము లేక సంబంధిత చట్టము కక్షిదారునికి కలిగిన కష్టమునకు సమర్ధవంతముగా పరిహారమును చెల్లించవలెను.

7) నేర విచారణ నిర్వహించునపుడు దురుద్దేశము మరియు ద్వేషము విశదమైనపుడు మరియు అట్టి విచారణ ముద్దాయి పట్ల పగతీర్చు కొనుటకును ,

అతనిపై కసిని స్వంత మరియు వ్యక్తిగత పగను చల్లార్చు కొనుటకు పూర్తి తలంపుతో నిర్వహించినచో. "

16. ప్రాథమిక సమాచార నివేదికలోనైననూ, ఫిర్యాదిలోనైననూ పేర్కొన్న ఆరోపణలను ముఖ విలువ పరంగా అంగీకరించినప్పటికీ , అది ప్రాథమికముగా ఎలాంటి నేరమును రూపించదు, మరియు ముద్దాయికి వ్యతిరేకముగా కేసును నిరూపించదని ఈ కోర్టు తీర్మానించినది. కాబట్టి కేసు విచారణను రద్దు చేయుటలో ఉన్నత న్యాయస్థానము న్యాయముగానే వ్యవహరించినది. మరియు వివాదాస్పదము కానీ ఆరోపణలు ప్రాథమిక సమాచార నివేదికలో గాని, పేర్కొన్నవి గాని, దానికి బలము చేకూర్చు రుజువులు గాని నేరము జరిగినదని రూపించదు. మరియు ముద్దాయికి వ్యతిరేకముగా కేసును నిరూపించదు. అటువంటి సందర్భములో కేసు విచారణను కోర్టు రద్దు చేయునపుడు, అట్టి కోర్టు యొక్క చర్య సమర్ధనీయమని చెప్పవచ్చును.

17. ఫిర్యాది యొక్క కేసును , కేసు యొక్క వాస్తవాల జోలికి పోకుండా , మిగతా వాటిని కూడా పట్టించుకోకుండా కేవలము దాని ముఖ విలువను బట్టి పరిశీలించి చూచేదము. ఆస్తి సహజ సిద్ధముగా ఫిర్యాది యొక్క నాయనమ్మకు చెందినదని ఫిర్యాది తన కేసులో పేర్కొనెను. ఫిర్యాది యొక్క నాయనమ్మ మరణాంతరము అట్టి ఆస్తి ఫిర్యాది యొక్క తండ్రి అఫజాలుద్దీనుకు సంక్రమించి నదనియు , అతని మరణాంతరము , 28-05-1996 నాడు మొదటి ముద్దాయికి మరియు అతనికి ముగ్గురు సోదరీమణులైన కరీమా సిద్దికా , సలేహ అస్మతున్నీసా మరియు సాదికా ఖైరున్నిసాలకు అట్టి ఆస్తి సంక్రమించినదని తెలిపెను. వారి తండ్రి ఆస్తిని అభివృద్ధి చేయుటకై మెస్సెర్స్ బంజారా కంస్ట్రక్షన్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ వారితో (ఒడంబడిక) అగ్రిమెంట్ చేసికొనెననియూ , అయిననూ , అట్టి అగ్రిమెంట్ (ఒడంబడిక) వారి తండ్రి గారి జీవిత కాలములోనే రద్దు చేయబడినదని పేర్కొనెను. వారి తండ్రి గారి మరణాంతరము , తేది. 28-05-1996 నాడు మూడవ ముద్దాయి అట్టి ఆస్తిని ఆక్రమించుటకు ప్రయత్నించగా ,ఫిర్యాది ఇచ్చిన ఫిర్యాదు మేరకు అట్టి నేరము నమోదు చేయబడినది. మెస్సెర్స్ బంజారా కంస్ట్రక్షన్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ వారు అట్టి హక్కులను మెస్సెర్స్ ఎన్ఆర్ఐ హౌసింగ్ క ంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారికి అనగా ఆ కంపెనీ నిర్వాహక అధికార ( మేనేజింగ్ డైరెక్టర్) అబిద్ రసూల్ ఖాన్ (మూడవ ముద్దాయి) పేరిట ఒక పత్రమును వ్రాయించి అతనికి ఇచ్చినారనియు అట్టి విషయమును పురస్కరించుకొని

ఫిర్యాది ఫిర్యాదు చేయగా క్రైమ్ నెం. 177/1996 నమోదు చేయబడినదనియు పేర్కొనెను. ఇంతకు ముందే , అట్టి వ్యవహారమునకు సంబంధించి రెండు ఒరిజినల్ సూట్స్ (దావాలు) దాఖలు చేసిరనియు, వాటిలో ఒకటి ఫిర్యాది దాఖలు చేయగా , రెండవది ఆమె సోదరిమణులు దాఖలు చేసిరి.

18. మరియు ఫిర్యాది ఈ విధముగా తన కేసులో పేర్కొనెను. మొదటి ముద్దాయి వారి నాయనమ్మ వ్రాసినట్లుగా ఉర్దూలో ఒక వీలునామను సృష్టించెను . ఆ వీలునామాలో నాయనమ్మ తన ఆస్తిని ఫిర్యాది యొక్క తల్లిదండ్రులగు అప్జాలుద్దీన్ మరియు లైక్వతున్నీసాలు వారి జీవితకాలము అనుభవించునట్లును , తదుపరి అట్టి ఆస్తిని మొదటి ముద్దాయికి సంక్రమించునని వ్రాయబడినది. అట్టి వీలునామా తేది.02-04-1950న నిజమాత్ జంగ్ నాన్ జ్యుడీషియల్ స్టాంపు పేపర్ పై సృష్టించబడి , ఫిర్యాది కేసు ప్రకారము మొదటి ముద్దాయైన తన సోదరుడు 08-03-1990 నాడు ఒక కల్పిత పత్రమైన నిర్ధారణ పత్రమును (హీబా బిల్ ముషా) సృష్టించి , దానిలో ఆస్తిని మూజువాణి కానుకగా మొదటి ముద్దాయికి ఇచ్చినట్లుగా నిర్ధారణ చేయుచూ ఆస్తిని భౌతికంగా మొదటి ముద్దాయికి అప్పగించినట్లుగా వ్రాయబడినది. ఈ కల్పిత పత్రముల ప్రాతిపదికగా , మొదటి ముద్దాయి అట్టి ఆస్తిని తానే సంపూర్ణ హక్కు దారుడుగా నటించుచూ , నాల్గవ ముద్దాయి పేరిట తేది. 01-12-2008 (ఒక అప్పీలులో దారుడు) నాడు కౌలు పత్రమును వ్రాయించెను. అనంతరము నాల్గవ ముద్దాయి, ఐదవ ముద్దాయి – హెచ్‌పిసిఎల్ మరియు హెచ్‌పిసిఎల్ ప్రతినిధులైన ఆరవ మరియు తొమ్మిదవ ముద్దాయి పేరిట తేది. 30-01-2009న అనగా , రెండు నెలలులోపు గానే, ఉపకౌలు పత్రమును వ్రాయించగా , ముద్దాయిల నెం.7 మరియు 8 అట్టి పత్రముపై ధృవీకరణ సంతకము చేసిరి.

19. 2వ ప్రతివాది తన ఫిర్యాదును 26 పేజీలలో , 26 పేరాలలో విపు లీకరించెను. పైన చర్చించిన విధముగా ఫిర్యాది ఆమె సోదరీమమణులు మరియు ఆమె సోదరుడు అనగా మొదటి ముద్దాయి యొక్క వారసత్వ ఆస్తి ఆధారముగా , వివాదాస్పద ఆస్తిలో హక్కు కోరుచున్నారని తెలియుచున్నది. ఈ ఫిర్యాదును లోతుగా పరిశీలిస్తే , ఆస్తి విస్తీర్ణము విషయములో వివాదము లేవనెత్తినది అనగా , ఆమె తల్లిదండ్రులకు సంక్రమించిన ఆస్తి విస్తీర్ణములో ఆమె భాగమునకు రావలసిన ఆస్తిని గూర్చి ఆమె తోబుట్టువులతో పోటీపడుచూ వివాదము లేవనెత్తినదని రూఢిగా తెలియును. మొదటి ముద్దాయి ఆస్తికి వారసత్వముగ ఏకైక హక్కుదారుడు కాడనియు , అట్టి ఆస్తి ఫిర్యాదికి మరియు ఆమె సోదరీమణులకు

సంక్రమించినదని నాల్గవ ముద్దాయికి పూర్తిగా తెలుసునని , ఫిర్యాదులో అణుమాత్రమైనా అనుమానమును వెల్లడించలేదు. మరియు పైన పేర్కొన్న విషయము తెలిసి కూడా నాల్గవ ముద్దాయి మొదటి ముద్దాయితో లలూచి పడి తప్పుడు మరియు కల్పిత వీలునామను సృష్టించి మొదటి ముద్దాయితో కౌలు ఒప్పందము కుదుర్చుకొనెనని చెప్పుటకు రుజువు లేదు. అది కుట్ర పూరితమని సూచించినప్పటికి, అట్టి కుట్ర జరిగినదని తెలియజేసే ఏలాంటి విషయము చూపలేకపోయిరి.

20. ఫిర్యాది యొక్క తండ్రి గారు మరియు మూడవ ముద్దాయి ఆస్తి అభివృద్ధి చేయుటకు ఒక ఒప్పందము చేసుకొనిరనియు, అట్టి ఒప్పందము ఫిర్యాది యొక్క తండ్రి గారు జీవించి వుండగానే రద్దు చేయబడినదనియు, వివాదాస్పద కౌలు ఒప్పందము, అప్పీలుదారుని పేరిట వ్రాయబడిన పిమ్మటనే ఫిర్యాది ఈ అంశములన్నింటిని లేవనెత్తనదని ఫిర్యాదును పరిశీలించినపుడు విశదమగును.లేవనెత్తబడిన అంశములు వారసుల మధ్య వారసత్వ సివిల్ దావాగా ప్రతిబి ంబించునని మా అభిప్రాయము. అసలు , వీలునామా మరియు నిర్ధారణ పత్రము ద్వారా ఏర్పడిన వారసత్వము గూర్చిన వివాదము క్రిమినల్ కేసు ద్వారా ఏవిధముగా పరిష్కరించాలో మా ఊహకు అందుట లేదు. అట్టి వివాదము సరియైన సివిల్ దావా ద్వారా మాత్రమే పరిష్కరించబడునని మేము గమనించితిమి , అంత మాత్రమే కాదు ఫిర్యాదితో సహ అనేక కక్షిదారులు ఇదే విషయములో ఇంతకు ముందే సివిల్ దావాలు వేసియున్నారు. అట్టి కేసులు వివరములు క్రింద చూపబడినవి:

( i)ఓ.ఎస్. నెం. 239/2004,గౌరవ XIఎసిజె, సి.సి.సి, హైదరాబాదులో ఫైలు చేయబడినది.

( ii) గౌరవ XI ఎసిజె , సి .సి.సి, హైదరాబాదులో ఫైలు చేయబడిన ఓ.ఎస్.నెం.337/2002.

( iii) గౌరవ XI ఎసిజె, సి.సి.సి, హైదరాబాదులో ఫైలు చేయబడిన ఓ.ఎస్.నెం. 58/2001.

( iv) గౌరవ XI ఎసిజె, సి.సి.సి, హైదరాబాదులో ఫైలు చేయబడిన ఓ.ఎస్. నెం. 277/2000.

(v) గౌరవ XI ఎసిజె, సి.సి.సి, హైదరాబాదులో ఫైలు చేయబడిన ఓ.ఎస్. నెం. 506/2001.

(vi) రిట్ పిటిషన్ (సి) నెం. 685/2010.

21. ఫిర్యాది తన ఫిర్యాదులో , మూడవ ముద్దాయికి వ్యతిరేకముగా వేసిన ఓ.ఎస్. నెం. 1989/1996, కోర్టు విచారణలో ఉన్నదనియు , మెస్సెర్స్ బంజారా కంస్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడుకు, వ్యతిరేకముగా వేసిన ఓ.ఎస్. నెం.1403/1999 కోర్టు విచారణలో ఉన్నదని తెలియచేసిననూ, మిగతా కేసుల ప్రస్తావన అట్టి ఫిర్యాదులో లేదని సూచించుట సందర్భోచితముగా ఉందును , తేది. 30-10-2009 నాడు మాత్రమే ఓ.ఎస్. నెం. 506/2001 కేసులో కక్షిదారుడు – ప్రతివాదిగా నాల్గవ ముద్దాయి చేర్చబడెను.

22. ఓ.ఎస్. నెం. 239/2004 కేసును అంతకు ముందే , ఫిర్యాది ఆమె సోదరుడు మరియు మొదటి ముద్దాయి మరియు ఆమె సోదరిమణులకు వ్యతిరేకముగా విభజన మరియు ప్రత్యేక స్వాస్థము కొరకు కేసు వేసెను. అట్టి కేసు విచారణలో ఉన్నది. ఫిర్యాదులో అట్టి పత్రములు మోసపూరితమైనవి ఆరోపించబడినవి కాబట్టి , సివిల్ సూట్ లో దానిని పరిశీలించెదరు, క్రిమినల్ కేసు విచారణకు వ్యతిరేకముగా సివిల్ కేసు విచారణలో భేదాభిప్రాయము వచ్చినపుడు అట్టి దానిని త్రోసిపుచ్చలేము. ఫిర్యాది , వివాదాస్పద స్థలములో నిర్మాణము ఆపివేయాలని రిట్ పిటిషన్లు నెం. 23017/2009 మరియు 23672/2009 ఫైల్ చేసినప్పటికీ అట్టి పిటిషన్లను తేది. 28-10-2009 నాడు కొట్టి వేసిరి. అయిననూ , ఫిర్యాదులో దాని ప్రస్తావన లేదు. సర్ దూల్ సింగ్ వెర్సెస్ నసీబ్ కౌర్ ((1987) ఎస్ యుపిపి. ఎస్.సి.సి 146) కేసులో ఈ కోర్టు పరిశీలన ఈ క్రింది విధముగా నున్నది :

> "2.ఎటువంటి వీలునామా వ్రాయబడలేదని ప్రతివాది వ్యాజ్యము , అయితే చనిపోయిన వ్యక్తి వీలునామా వ్రాసినాడని అప్పీలుదారులవాదన, ఇట్టి కక్షిదారుల మధ్య ఈ సివిల్ సూటు ఇంకను విచారణలోఉన్నది, జిల్లా జడ్జి , రాంపూర్ కోర్టులో మరణశాసన ప్రమాణమునుమంజూరు చేయు విషయము విచారణలో గలదు. కాబట్టి, అట్టి వీలునామా నిజమైనదా కాదా అను ప్రశ్నను , సివిల్ కోర్టు మూసివేసేను,ముందు చెప్పిన రెండు కేసులలో అట్టి విషయము గూర్చి సివిల్కోర్టులలో తీర్పు ఇంకను రాలేదు. కాబట్టి ఈ తరుణములో ,అట్టి వీలునామా కల్పితమని ఆరోపిస్తూ ప్రతివాది క్రిమినల్ కేసు వేయుటకు అనుమతించబడదు, చట్ట ప్రకారము రుజువులను రికార్డు చేసి , మరియుకక్షిదారుల వివరణ విన్న తరువాత వీలునామా విషయము సివిల్ కోర్టు తీర్మానించును. వీలునామా నిజమైనదా, కాదా అను అంశము సివిల్

కోర్టు వారి పరిశోధనలో ఉన్నపుడు అప్పీలుదారులపై ప్రతివాది ఇట్టి ఆరోపణలుచేస్తూ కేసు వేయుటకు అనుమతించుట సరికాదు.అందువలన మేము ఈ అప్పీలులో అనుకూలమైన తీర్పునిస్తూ ,ఉన్నత న్యాయస్థానము వారి ఉత్తర్వులు కొట్టి వేస్తూ , ఫస్ట్ క్లాస్ జ్యుడీషియల్ కోర్టు , చండీఘరులో కక్షిదారులు – శ్రీమతి న సీబ్ కౌర్ వర్సెస్ సర్ దుల్ సింగ్ యొక్క క్రిమినల్ కేసు విచారణను రద్దు చేయడమైనది. అట్టి వీలునామా కల్పితమైనదని సివిల్ కోర్టు తీర్మానించినచో ,భవిష్యత్తులోసహేతుకమైన కేసులు వేయుటకు ఇట్టి మా తీర్పు అవరోధము కాజాలదు.వివాదాంశమైన వీలునామా గూర్చి ఎలాంటి అభిప్రాయము వ్యక్తము చేయుటకు మేము ముందంజ వేయము. ఎందుకంటే మాకు అటువంటి సందర్భము లేదు. మరియు అట్టి విషయము క్రింది కోర్టుల సమక్షములో వారి అభిప్రాయ వ్యక్తీకరణకు బహుటముగా ఉంచబడినది.”

23. ఫిర్యాది , ఆమె సోదరీమణులు విక్రయము మరియు త్రిప్పివేయలేని విశేషమైన పవర్ పట్టా ఒప్పంద పత్రమును మహమ్మద్ ఖాలిద్ షరీఫ్ అను వ్యక్తి పేరిట 20-03-2015 నాడు వ్రాయించిన విషయము గమనించవలెను. పెట్రోల్ పంపును నెలకొల్పుట మరియు నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ మంజూరు చేయుట మొదలగు వాటి గూర్చి అనేక దావాలు వేయబడినవి. ప్రాధమిక సమాచార నివేదిక (ఎఫ్.ఐ.ఆర్) నమోదు చేసి , సి.ఆర్.పి.సి.లోని విభాగము 156 (3) ప్రకారము దర్యాప్తు చేయుటకు పోలీసు స్టేషనులో తేది. 24-11-2010న ఫిర్యాదు ఇవ్వబడినది. దర్యాప్తు సమయములో కుట్ర జరిగినదనే చెప్పుటకు ఎలాంటి రుజువులు లేవని తేది. 30-08-2017 నాడు పోలీసు వారి తుది నివేదికలో అభిప్రాయమును వెలిబుచ్చిరి.

24. పత్రములలో గల ప్రశ్నార్ధక సంతకములు ఎవరూ కల్పించినవి కావనియూ , ఎవరు కూడా వేషధారణతో మోసము చేయలేదనియూ , కాబట్టి ఇది ఎవరికి సంబంధించిన కేసు కాదని, ఈ కేసును పరిశీలించిన విజ్ఞులైన న్యాయమూర్తి 8వ పేరాతో పేర్కొన్నెను. అట్టి పేరాలో న్యాయమూర్తి పరిశీలన ఈ క్రింది విధముగానున్నది :

"8....... ఈ విషయములో చేసిన ఆరోపణ క్లుప్తముగా ఈ విధముగానున్నది, మొదటి ముద్దాయి ఆస్తికి సంపూర్ణాధికారము గల స్వంతదారుడుకాదనియు, నిజ ఫిర్యాది , మరియు ఆమె సోదరీమణులతో

కూడి వారి తోటి స్వంతదారుడు లేక సహ భాగస్తుడు కనుక మోసము చేయు ఉద్ధేశముతోకల్పిత మరియు పుట్టించిన వీలునామా మరియు నిర్ధారణ పత్రములు నిజమైనవిగా చూపించుచూ మోస పూరితముగా తానే ఆస్తికి సంపూర్ణ హక్కు దారుడుగా నటించెను అట్టి వీలునామా 1950 సంవత్సరమునకుసంబంధించినది, అట్టి నిర్ధారణ పత్రము 1989-1990 సంవత్సర కాలమునాటిది.ఆరోపించబడినట్టి మూజువాణి బహుమతి పత్రము 1966సంవత్సరమునకు ముందు ఇచ్చినదిగా చూపబడెను......"

25. పై విషయములను పరిశీలించిన తరువాత కూడా , విజ్ఞులైన న్యాయమూర్తి , నాల్గవ ముద్దాయికి వ్యతిరేకముగా సాగించు విచారణను రద్దు చేయుటకు ఎందుకు నిరాకరించెనో మాకు అర్ధము కాలేదు. అంత మాత్రమే కాదు. పైన చూపిన విషయ పరిశీలనపై ఆధారపడి , అట్టి ముద్దాయిని అరెస్టు చేయుటకు పోలీసు వారికి దర్యాప్తు నిమిత్తము అనుమతి ఇచ్చుట న్యాయబద్ధము కాదని విజ్ఞులైన న్యాయమూర్తి స్వయముగా గమనించెను కల్పించిన మరియు మోస పూరిత పత్రములను ఆధారముగా చూపించి , మొదటి ముద్దాయి కౌలు పత్రమును వ్రాయించుట విషయము పైనే మొత్తము ఆరోపణలు చేయబడినవని అట్టి ఆరోపణలు మొదటి ముద్దాయికి మాత్రమే వ్యతిరేకముగా చేసిరని విజ్ఞులైన న్యాయమూర్తి కనుగొని నందున , అట్టి న్యాయమూర్తి తన పరిధిలో గల అధికారమును ఉపయోగించి నాల్గవ ముద్దాయికి వ్యతిరేకముగా నున్న కేసు విచారణను కూడా రద్దు చేసివుండవలసినదని మా యొక్క ఆలోచనా పూరితమైన అభిప్రాయము. విజ్ఞులైన న్యాయమూర్తి ఏ కొలమానము ప్రకారము మిగతా ముద్దాయి విషయములో అనుకూలమైన తీర్పు నిచ్చెరో అదే కొలమానము నుపయోగించి, నాల్గవ ముద్దాయికి కూడా అనుకూలమైన తీర్పును ఇచ్చి ఉండవలసినది.

26. (సహజమైన) నిజ ఫిర్యాది స్పెషల్ లీవ్ పిటిషన్స్ పై వేసిన క్రిమినల్ పిటిషన్లలో ఎట్టి నిపుణత లేదని మేము పూర్తిగా గ్రహించితిమి , 5వ ముద్దాయి- హెచ్‌పిసిఎల్ మరియు వారి అధికారులైన ఆరవ మరియు తొమ్మిదవ ముద్దాయిలు మరియు ధృవీకరణ సాక్షులుగా ఉన్నందున ఈ కేసులో బంధించబడిన ఏడవ మరియు ఎనిమిదవ ముద్దాయిలకు వ్యతిరేకముగా ఎలాంటి వ్రాతపూర్వక రుజువులు లేవని అట్టి ఏకసభ్య న్యాయమూర్తి సరిగానే కనిపెట్టిరి. విజ్ఞుడైన ఏకసభ్య న్యాయమూర్తి తన పరిధి అధికారమును సి.ఆర్.పి.సి. చట్టములోని విభాగము 482 ప్రకారము సరిగానే ప్రయోగించిరి.

27. నిజ ముద్దాయి నెం. 4 పరంగా , అతని కేసు 1 మరియు 9 వర్గముల క్రింద భజన్ లాల్ (సూప్ర) కేసును ఈ కోర్టు మలచిన రీతిగానే ఉన్నదని తీర్మానించుటకు మాకెలాంటి

సందేహము లేదు. పైన , ఇంతకు ముందు చర్చించిన విధముగానే , ఫిర్యాదులో పేర్కొన్న ఆరోపణలను వారి ముఖ విలువను బట్టి తీసుకొనిననూ , 4వ ముద్దాయికి వ్యతిరేకముగా విచారణ జరుపుటకు వ్రాతపూర్వక రుజువులు లేవు. కాబట్టి , క్రిమినల్ విచారణను నాల్గవ ముద్దాయి అనగా ఎం. శ్రీకాంత్ కు వ్యతిరేకముగా కొనసాగించుట చట్టము యొక్క విధానములను దుర్వినియోగ పరచుట మాత్రమేనని మా యొక్క ఆలోచనతో కూడిన అభిప్రాయము ఇందు మూలముగా, ఈ అప్పీలు అనుకూలమైన తీర్పుకు యోగ్యమైనది.

28. ఫలితముగా, ఎస్.ఎల్.పి. (క్రిమినల్) నెం. 9156/2017 పై నాల్గవ ముద్దాయి వేసిన క్రిమినల్ అప్పీలు అనుకూల తీర్పు పొందినది. సెంట్రల్ క్రైమ్ స్టేషన్, హైదరాబాద్ వారు క్రైమ్ నెం.311/2010, పి.ఎస్.లో నాల్గవ ముద్దాయికి వ్యతిరేకముగా వేసిన క్రిమినల్ విచారణ రద్దు చేయబడి , కేసు కొట్టివేయబడినది. ఎస్.ఎల్.పి. (క్రిమినల్) నెంబర్లు. 9160–61/2017 పై నిజ ఫిర్యాది వేసిన క్రిమినల్ అప్పీళ్ళు కొట్టి వేయబడెను.

............. (న్యాయమూర్తి)

(నవీన్ సిన్హా)

............. (న్యాయమూర్తి)

(బి.ఆర్. గవాయ్)

న్యూఢిల్లీ;
అక్టోబర్ 21, 2019.

**గమనిక :** స్థానిక భాషలో అనువదించబడిన తీర్పు అతడు / ఆమె యొక్క స్థానిక భాషలో అర్థం చేసుకోవడానికి మాత్రమే పరిమితము. ఇది ఏ ఇతర ప్రయోజనాల కోసం ఉపయోగించరాదు. అనువదించిన స్థానిక భాష తీర్పు మూలమునకు ఆంగ్లములో గల తీర్పు ప్రామాణికమైనది.